క్లుప్తంగా

ఎస్పీని కలిసిన డీఎస్పీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను మహబూబాబాద్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తీర్థాల సత్యనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

గుంజేడు ముసలమ్మ జాతర



తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు గ్రామంలో గుంజేడు ముసలమ్మ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా గ్రామంలోని అన్నివర్గాల ప్రజలు నైవేద్యంతో కూడిన బోనాలతో డప్పుచప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ దేవాలయానికి చేరుకొని గుంజేడు ముసలమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, సర్పంచ్ మోత్కురి రవీంద్రాచారి, ఎంపీటీసీ మేరుగు మాధవి, రైతు కోఆర్డినేటర్ సింగరం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏకాదశి వేడుకలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని మహేశ్వరీ భవనంలో ఏకాదశి ప్రత్యేక పూజల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీకృష్ణభగవానుడి ఊయల ఉత్సవం వైభవంగా నిర్వహించారు.

డీఎస్పీ పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహబూబాబాద్ నూతన డీఎస్పీ టి.సత్యనారాయణ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామంలో జెడ్పీ నిధులు రూ.7లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, వార్డు సభ్యులు రాంబాబు, భవానిఉపేందర్, జాఫర్‌ఖాన్, రాజు, వీరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

'నాలుగు నెలలుగా విద్యుత్ సరఫరా బంద్'

మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని బోడతండాలోని గృహాల మధ్య మే నెలలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభం కూలింది. దీంతో నాలుగు నెలలుగా పలు ఇళ్లలో విద్యుత్ లేక చీకట్లో మగ్గుతున్నామని గిరిజనలు వాపోయారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి నిలిచిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రైస్‌మిల్లు తనిఖీ

డోర్నకల్: స్థానిక లక్ష్మీ రైస్ మిల్లును డిప్యూటీ తహసీల్దార్ జర్పుల సుధాకర్‌నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. కొద్దిరోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన 6,960 క్వింటాళ్ల వరిధాన్యాన్ని లక్ష్మీ రైస్ మిల్‌కు తరలించారు. ఇప్పటి వరకు 3,480 క్వింటాళ్ల వడ్లను బియ్యంగా మార్చారు. 25శాతం నూక ఉన్న 2,900 క్వింటాళ్ల బియ్యాన్ని నెక్కొండ ఎఫ్‌సీఐ గోడౌన్‌కు 10శాతం నూక ఉన్న 580 క్వింటాళ్ల బియ్యాన్ని అనంతారం గోడౌన్‌కు తరలించారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్ అప్పగింత

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్యా రజితకు చెందిన సెల్‌ఫోన్ గత నెల రోజుల క్రితం చోరీకి గురైంది. ఈమేరకు బాధితురాలు రజిత స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై బానోత్ వెంకన్న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) సాంకేతిక విధానాన్ని ఉపయోగించి సెల్‌ఫోన్‌ను గుర్తించారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ అదే గ్రామానికి చెందిన వంశీ వద్ద ఉన్నట్లు తెలుసుకొని, బాధితురాలు రజితను శుక్రవారం అప్పగించారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకట్‌రెడ్డి, కానిస్టేబుల్ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

మాలలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మహబూబాబాద్: దళిత బంధులో మాలలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ మాలమహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ డిమాండ్ చేశారు. జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, బిక్షం, కేశవరావు, సాత్విక్, శ్రీకాంత్, రమేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదో రోజు కొనసాగిన దీక్షలు



గార్ల: కార్మికులతో మాట్లాడుతున్న మురళి



డోర్నకల్‌లో..



కురవి: ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న జీపీ కార్మికులు



కేసముద్రం: కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

గార్ల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరాన్ని టీజేఎస్ రాష్ట్ర నాయకులు జి. మురళి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

డోర్నకల్: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన దీక్షలో నాయకులు గాడెపల్లి వెంకటేష్, చిప్ప గణేష్, రజనీకాంత్, వీరన్న, ముదాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కురవి: గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు, సిబ్బంది శుక్రవారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపేంద్రాచారి, రామచంద్రయ్య, మంజూర్‌అలీ పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నిరసన

కేసముద్రం: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో దీక్షలు చేపట్టిన జీపీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడు మంగీలాల్, రాములు పాల్గొన్నారు.

రేషన్‌సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం తగదు

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి: రేషన్ సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం తగదని, మండల అధికారులు రేషన్ షాపులను తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుగులోత్ పద్మావతి అధ్యక్షతన జరిగింది. ప్రజలకు అందాల్సిన సన్నబియ్యాన్ని కొందరు రేషన్ డీలర్లు మాయం చేస్తున్నారని, సన్నం బియ్యం వస్తుంటే దొడ్డు బియ్యం ఇస్తున్నారని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌లోని పంపిణీ కేంద్రం వద్ద డంప్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. పత్రికలు బయటకు తీసి రాయాలని తెలిపారు. తహసీల్దార్ అన్ని గ్రామాల్లో తిరిగి షాపులను తనిఖీ చేసి సన్నం బియ్యం వస్తే లబ్ధిదారులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీలర్లు అమ్ముకుంటే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీరోలు ఎంపీటీసీ భోజ్యానాయక్ మాట్లాడుతూ.. సీరోలులో నాగార్జునసాగర్, హుస్సేన్‌సాగర్ ఉందో తెలియడంలేదని, వరద వస్తుందని ఇళ్లు కూల్చివేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఫీ, ఆర్‌బీఎస్ కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, సొసైటీ చైర్మన్ దొడ్డగోవర్ధన్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ తోటలాలయ్య, అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

డోర్నకల్: రైల్వే శాఖకు చెందిన స్థలాల పరిరక్షణలో భాగంగా శుక్రవారం రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిషప్ అజరయ్య ఫంక్షన్ హాలు నుంచి సుభాష్‌వీధి వరకు రైల్వే శాఖకు చెందిన స్థలంలో ప్రహరీ నిర్మాణం కోసం పునాదుల తవ్వకం పనులు చేపట్టారు. దీంతో గోడ నిర్మాణ పనులతో తమకు రోడ్డు పైకి వచ్చే మార్గం మూసుకుపోతుందని ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటయ్యే వరకు పనులు నిలపాలని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. మున్సిపల్ చైర్మన్ వీరన్న ఘటనా స్థలానికి చేరుకుని గోడ నిర్మాణంతో సమీప ఇళ్లకు చెందిన వారికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున కొంత సమయం ఇవ్వాలని ఐఓడబ్ల్యూ బ్రోణాచారిని కోరారు. తాము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వేకు చెందిన స్థలంలోనే గోడ నిర్మాణ పనులు చేపట్టామని, పనులకు అడ్డురావద్దని చెప్పడంతో స్థానికులు వెళ్లిపోయారు.

18న సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఈనెల 18న ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి టి.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న అంజయ్య

మహబూబాబాద్/మహబూబాబాద్ రూరల్: పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యమని, పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ పథకం కింది రూ.5లక్షలు ఇచ్చినట్లు పార్టీ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేల మంది లబ్ధిదారులు ఉంటే కేవలం రెండు వందల మందికి మాత్రమే ఇళ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాబోయో ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొంత మంది కౌన్సిలర్లు లబ్ధిదారుల నుంచి లక్షల రూపాయలు వసూళ్లు చేసి డబుల్ బెడ్రూం ఇళ్లకు ఎంపిక చేశారని ఆరోపించారు. రాబోయో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేందర్, రామరాజు ఉపేందర్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి



మాట్లాడుతున్న సంఘాల నాయకులు

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని అఖిల భారత ఐక్య కార్మిక సంఘాల నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథ భవన్‌లో సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ర శ్రావణ్, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శులు బిల్లకంటి సూర్యనారాయణ, హెచ్‌లింగన్న, జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మధార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి కార్మిక సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో రాజమౌళి, నాగన్న, శ్రావణ్, కోటేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్ అడ్డగింత

కురవి: ఒక వైపు పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుండగా కురవి జీపీకి చెందిన ట్రాక్టర్‌ను నడుపుతుండడంతో జీపీ కార్మికులు, సిబ్బంది శుక్రవారం ట్రాక్టర్‌ను గుడిసెంటర్ వద్ద అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న జీపీ సిబ్బందితో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, సంఘం నాయకులు ఉపేంద్రచారి ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు.

వైద్యశిబిరం

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో దంతాలపల్లి ప్రజావైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థుకు శుక్రవారం వైద్యశిబిరం నిర్వహిచారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు చైతన్య, వాణి వసతిగృహంలో 120 మంది విద్యార్థులకు గాను 82 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీహెచ్‌ఓ బాలాజీ, సూపర్‌వైజర్ చలపతిరావు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

బెల్లం, పటిక పట్టివేత

డోర్నకల్: స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద శుక్రవారం వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో బెల్లం పట్టిక తరలిస్తున్నట్టు గుర్తించి ఆటోను ఆపే ప్రయత్నం చేస్తుండగా ఆటోడ్రైవర్ పారిపోయినట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఆటోలో క్వింటా బెల్లం క్వింటన్నర పటికతో సహా ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

మహబూబాబాద్ రూరల్‌లో..

మహబూబాబాద్ రూరల్: బయ్యారం నుంచి జమాండ్లపల్లి గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 5 క్వింటాళ్ల పటిక, 50కిలోల నల్లబెల్లంను మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం క్రాస్ రోడ్డు వద్ద స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్సై రాంచరణ్ శుక్రవారం తెలిపారు. తవేరా వాహనంలో ఆరుగురు వ్యక్తులు నల్లబెల్లం, పటిక తీసుకువస్తుండగా పట్టుకున్నామని, నలుగురు తమ అదుపులో ఉండగా ఇద్దరు పరారయ్యారని, తవేరా వాహనంను సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ముగ్గురి అరెస్టు

కురవి: మండలంలోని నేరడ శివారు చీమ్లా తండా జీపీ పరిధిలోని బంగ్యాతండాకు చెందిన ఐదుగురు వ్యక్తులు పోలీసు విధులకు ఆటంకం పరిచిన భూక్య కిషన్, భూక్య సాయి, భూక్య చందర్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గోపి శుక్రవారం తెలిపారు.

ఐదుగురి అరెస్ట్

డోర్నకల్: డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామ శివారులో గుప్త నిధుల తవ్వకాలకు సంబంధించి నమోదైన కేసులో ఐదుగురుని అరెస్ట్ చేసినట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో ఖమ్మం రూరల్ మండలం వెంకటాయపాలెంకు చెందిన మద్దెల వీరయ్య, మనిపాటి మధు, కొట్టి రాము, సీరోలుకు చెందిన కుమ్మ ఉపేందర్, కేసముద్రం మండలం కల్వలకు చెందిన కట్ల మల్లయ్యను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

చైన్ స్నాచింగ్

చిన్నగూడూరు: చైన్‌స్నాచింగ్ జరిగిన సంఘటన మండలంలోని విస్సంపెల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గజ్జి లింగమ్మ మండలంలోని విస్సంపల్లిలోని కూతురు ఇంటికి ఆటోలో వచ్చింది. ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో ఇంటి ముందు కూర్చోగా ఆటో డ్రైవర్ నల్లపూసల గొలుసు లాక్కొని ఆటోలో వెళ్లిపోయాడు. బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అల్లుడు, బిడ్డకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'చంద్రయాన్'ను వీక్షించిన విద్యార్థులు



కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్ఎస్‌లో వీక్షిస్తున్న విద్యార్థులు



మహబూబాబాద్ రూరల్: ఆలయం వద్ద పూజలు చేస్తున్న సంఘం నాయకులు

కేసముద్రం: ఇస్రో అంతరిక్షకేంద్రం నుంచి ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగించబడిన చంద్రయాన్-3ని శుక్రవారం కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీ ద్వారా విద్యార్థులందరికి లైవ్ టెలికాస్ట్‌లో చూపించారు. హెచ్ఎం శాంతకుమారి, టీచర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం 'సాక్షి' టీవీలో ప్రత్యక్ష ప్రసారంలో వస్తున్న చంద్రయాన్ ప్రయోగాని వీక్షించారు. ప్రిన్సిపాల్ ఖాలీద్‌పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులు చంద్రయాన్ ప్రయోగాన్ని డిజిటల్ టీవీలో వీక్షించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇస్రో ఆకారంలో ప్రదర్శన

మహబూబాబాద్ రూరల్: చంద్రయాన్-3 విజయవంతం కావాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం మానవహారం నిర్వహించి, ఇస్రో ఆకారంలో ప్రదర్శన తమ హర్షాతిరేకాలను వ్యక్తంచేశారు. ఉపాధ్యాయులు డాక్టర్ వి.గురునాధరావు, ఉపాధ్యాయులు ఎస్.విష్ణువర్ధన్, ఎ.వెంకట్రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

అబార్షన్లు చేస్తే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న డాక్టర్ నాగవాణి

తొర్రూరు: అక్రమంగా అబార్షన్లు చేస్తే చర్యలు తప్పవని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం గర్భిణుల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. నాగవాణి మాట్లాడుతూ.. ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉందని, పుట్టింది ఆడపిల్ల తెలియగానే అబార్షన్లు చేసి నిండు ప్రాణాన్ని చంపుతున్నారన్నారు. అబార్షన్లతో మహిళలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి నరేష్, వైద్యులు జ్వలిత, ప్రియాంక, సేవా తరుణి అధ్యక్షులు శైలజ, ప్రతినిధులు శ్రీదేవి, కౌన్సిలర్ అరుణ పాల్గొన్నారు.

'దళిత బంధు' అందజేయాలి

పెద్దవంగర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకాన్ని దళిత వర్కింగ్ జర్నలిస్టులందరికి అందజేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఎడవల్లి సోమన్న, ఉపాధ్యక్షుడు సుంకరి ఓంకార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నియోజకవర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరమేశ్, సంయుక్త కార్యదర్శి ఎల్లేష్, కోశాధికారి అశోక్, సలహాదారుడు మధు, కార్యవర్గ సభ్యులుగా భాస్కర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం దళితులను మోసగిస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుక రామ్మూర్తి అన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. రామ్మూర్తి మాట్లాడుతూ.. దళిత బంధు గులాబీ కార్యకర్తలకే అందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు యాకయ్య, బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు రాజేష్, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అవగాహనతోనే వ్యాధుల నియంత్రణ

తొర్రూరు: అవగాహనతోనే వ్యాధులను నియంత్రించవచ్చని ఆయుర్వేద వైద్యురాలు నిరంజని జకోటియా, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు ప్రియాంక అన్నారు. బాలవికాస ఆధ్వర్యంలో కేన్సర్, షుగర్, బీపీ, కిడ్నీ సంబంధిత వ్యాధులపై శుక్రవారం డివిజన్ కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బాలవికాస మేనేజర్ రమ, ప్రతినిధులు పాల్గొన్నారు.

వక్రీకరించి నిరసనలు చేయడం సరికాదు

మరిపెడ: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించి నిరసనలు తెలుపడం సరికాదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు మరిపెడలో నిరసనలు చేశారని అవి ఎందుకు చేశారో వారికే తెలియాలన్నారు. ఆయనతో పాటు నాయకులు అజీజ్, అప్సర్, సోమన్న తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేటలో మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గుండా రఘుపతి, ఉపాధ్యక్షుడిగా ఆవుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా శేరి దశరథ, సహాయ కార్యదర్శిగా సారంగుల రమేష్, కోశాధికారిగా చందా కొండల్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

జయప్రదం చేయండి

బయ్యారం: కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలపై ఈనెల 20 న ఎస్‌పీడీ (సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్) కార్యాలయం వద్ద టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళనను జయప్రదం చేయాలని సంఘం మండల అధ్యక్షురాలు రమణమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం కరపత్రాల పంపిణీ నిర్వహించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మంగయ్య, కృష్ణమూర్తి, వెంకన్న, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సకల సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం రెండో దఫా పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం రాము, ఉపాధ్యాయులు రామ్మోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రమేష్, రంజాన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సీఆర్పీ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

నెల్లికుదురు: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమని ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఖలీద్‌మహ్మద్ దంపతులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ పంపిణీ

డోర్నకల్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బసిక భావనాదేవి శుక్రవారం పీహెచ్‌సీలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెకు వైద్యాధికారి సాధ్విజ కేసీఆర్ కిట్ అందజేశారు.

దోమల నివారణ మందు పిచికారీ

గార్ల: వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లను ఆదేశించారు. ఫ్రైడే డ్రైడేను పురస్కరించుకొని శుక్రవారం గార్ల సబ్‌సెంటర్ పరిధిలో దోమల ఉధృతి నివారణకు సైడ్ కాల్వల్లో టీమోపాస్ మందును చల్లించారు.

మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక

పెద్దవంగర: మేరు సంఘం మండల నూతన కమిటీని శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మారగిరి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా మునిగాల సోమనర్సయ్య, కోశాధికారిగా సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గట్ల వెంటేశ్వర్లు, మునిగాల శ్రీనివాస్, మల్లయ్య, భాస్కర్, వీరయ్య, కార్యదర్శిగా వెంకన్న, శ్రీనివాస్, నాగభూషణం, దామోదర్, వెంటేశ్వర్లు, నిర్వహక కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, అశోక్, గణేష్, భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నియమితులయ్యారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నర్సింహులపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పీఆర్‌టీయూ మండల కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్ అవిష్కరణ చేశారు. జూలై 16నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బస్సుయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, పీఆర్‌టీయూ మండల కార్యదర్శి సంజీవ, హెచ్ఎం శ్రీలత, శ్రీనివాస్‌రెడ్డి, శేకర్ పాల్గొన్నారు.

పదేళ్లకు వినియోగంలోకి..

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో దశాబ్ద కాలం క్రితం చెడిపోయిన చేతిపంపు ఉపాధ్యాయుల కృషితో వినియోగంలోకి వచ్చింది. హెచ్ఎం మరియామాణిక్యంతో పాటు ఉపాధ్యాయులు చేతిపంపునకు వార్డు కౌన్సిలర్ సురేందర్‌జైన్ సహకారంతో మరమ్మతులు చేయించారు. శుక్రవారం హెచ్ఎం కొబ్బరికాయ కొట్టి చేతిపంపును ప్రారంభించారు.

భద్రకాళి పండుగ

కురవి: మండలంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భద్రకాళి అమ్మవారి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సంఘం కురవి అధ్యక్షుడు కన్నె వెంకన్న, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, మండల అధ్యక్షుడు మల్సూర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..



నెల్లికుదురు: అనాథ పిల్లల్ని ప్రభుత్వం నుంచి అన్నివిధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల్ని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ రాజ్యం

బయ్యారం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం వస్తుందని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు జి.రవి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, బాల్యాతండా పంచాయతీల్లో పర్యటించారు. కార్యక్రమంలో సర్పంచులు నీలమ్మ రామునాయక్, లక్ష్మిసుధాకర్, నాయకులు రాంమోహన్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాన్ని తక్షణమే తరలించాలి



మహబూబాబాద్ అర్బన్: కనీస వసతులు లేని డోర్నకల్ మైనార్టీ గురుకులాన్ని, వసతులు ఉన్న కురవి గురుకులానికి తక్షణమే తరలించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుక్రవారం జిల్లా మైనార్టీ కార్యాలయంలో, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, పట్టణ నాయకులు రాజేష్, లక్ష్మణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.